ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 13
సంచిక : 78
పేజీలు : 3
శుక్రవారం, నవంబర్ 07, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## జిల్లా అధికారులతో న్యాయమూర్తులు సమీక్ష



**టి మీడియా,నవంబర్ 6,కొత్తగూడెం లీగల్:** జిల్లా కోర్టు మీటింగ్ హాలులో జిల్లా అధికారులతో న్యాయమూర్తులు సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ... పెండింగ్ కేసులలో త్వరితగతీన సాక్షులను కోర్టుల వారీగా తీసుకొని రావాలని , స్పీడు డిస్పోజల్ కు సహకరించాలని, వారంట్ పెండింగ్ లో ఉన్న కేసులలో వారంట్ లు త్వరితగతిన అమలుపరచాలని చెక్కు బౌన్స్ కేసులలో ఫిర్యాదుదారుల సహకారంతో అట్టి వారెంట్ లను అమలుపరచాలని ,వర్షాలు అధికంగా కురుస్తున్నందున ఇల్లందు, మణుగూరు కోర్టు కాంపౌండ్ లను పరిశీలించాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరిత మాట్లాడుతూ ముఖ్యంగా పోక్సో కేసులలో సాక్ష్యం వెంట వెంటనే తీసుకుని రావాలని అందులకు పోలీసు అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అధారిటీ సెక్రటరీ ఎం. రాజేందర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కే.కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# ఖతర్నాక్ లాడ్జీలు

- లైసెన్స్‌లు లేకుండా నిర్వహణ



- రెస్టారెంట్ లకు మాత్రమే అనుమతి
- ఓయో లో వల్గర్ వ్యవహారాలు






**టి మీడియా, నవంబర్ 6, ప్రత్యేక ప్రతినిధి :**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొన్ని లాడ్జ్ లు(హెూటల్స్ అని కూడా అంటారు) ఖతర్నక్ కార్యక్రమాలకు మారాయి."లా "అనే విషయం కు మేము అతితులం అన్నట్లుగా ఉంది. లాడ్జిల నిర్వహణ ఉండాల్సిన పోలీస్, ఫైర్, స్థానిక సంస్థ, పోల్యూషన్ ఎన్ ఓసి లు అసలు కనిపించవు లైసెన్స్ జాడ లేదు. రెస్టారెంట్ అనుమతి తో లాడ్జిలు నడుపుతున్నారు. ఓయోల లో వల్గర్ పనులు జరుగుతున్నాయి. అనధికార బార్ లు నడుస్తున్నాయి. చట్ట ప్రకారం కనీసం గేటు ముందు ఉండాల్సిన సెక్యూర్టీ గార్డ్,పార్కింగ్ కూడా లేని దుస్థిసతి ఉంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా,పారిశ్రామికంగా, పర్యాటంగా అభివృద్ధి చెందింది. నిత్యం ఏదో ఒక పని పై వచ్చి వెళ్లే వారి సంఖ్య వేలల్లో ఉంటుంది.అన్ని వ్యాపారాలతో లాడ్జ ల వ్యాపారం కూడా విస్తరించింది.కార్పొరేట్ స్థాయి హెూటల్స్ ఖమ్మం, కోత్తగూడెం, భద్రాచలం, పాల్వంచ, మణుగూరు లతో పాటు మధిర లాంటి చోట వెలిశాయి. ఓయో లు అదే స్థాయి లో ఉన్నాయి.లాడ్జ్ /అతిధి గృహం/స్టే హెూమ్ లాంటి వి నిర్వహణకు చట్టం ఉంది. నిబంధనలు ఉన్నాయి,లైసెన్స్ అవసరం అనేది దాచి పెట్టి నిర్వహిస్తున్నారు. ఖమ్మం నగరం లోని స్టేషన్ రోడ్ లో ఉన్న పలు లాడ్జ్ లకు అసలు పార్కింగ్ అనేది లేదు. పాత మున్సి పల్ తో పాటు, మయూరి సెంటర్ లోని కొన్ని లాడ్జ్ లు అసాంఘిక కార్యక్రమాల కు నిలయంగా ఉన్నాయి. 18 ఏళ్ల నిండినవారు, అది కూడా ఆధార్ లాంటి ఐడి లు ఇస్తే రూము ఇస్తారు. మద్యం, వ్యభిచారం, జంతువులు లాంటివి నిషేధం.భద్రత తో పాటు, అవసరం అయిన అన్ని సౌకర్యాలు యాజమాన్యం కల్పించాలి సిసి కెమెరా,సెక్యూర్టీ గార్డ్ లాంటివి ఉండాలి.

**4 రకాలుగా వర్గీకరణ**

లాడ్జ్ హెూటల్స్ ని 200ల లోపు,200 లు నుండి 400ల లోపు,700ల లోపు, అంతకంటే ఎక్కువ గ వర్గీకరణ గ చూస్తారు.వీటి లోనూ, ప్రపంచ, మధ్యతరగతి,బడ్జెట్ హెూటల్స్ విభజించి అనుమతులు ఇస్తారు.ఒక్కో క్యాటగిరికి ఒక్కో విధమైన నిబంధనలు ఉన్నాయి.

**లైసెన్స్ తప్పని సరి**

లాడ్జి (హెూటల్ )నిర్వహణ కు లైసెన్స్ అనేది తప్పనిసరి. స్థానిక సంస్థ కలెక్టర్ అనుమతి తో జారీ చేస్తుంది.అందుకు భవనం ప్లాన్,నిర్మాణం కు ఉన్న అనుమతి పత్రాలు,వైద్య ఆరోగ్యశాఖ, పోలిస్, ఫైర్,విద్యుత్ శాఖ,ట్రేడ్ లైసెన్స్,ఉంటే ఫుడ్ లైసెన్స్,బార్ లైసెన్స్ పర్యావరణ ఎన్ ఓసి లు ఉండాలి.ఒక్కో శాఖ నుండీ తీసుకొవడానికి మరికొన్ని నిబంధనలు ఉన్నాయి. ఓయో కి ఈ నిబంధనలు ఉన్నాయి. పోలీస్ శాఖ ఎప్పుడు ఆయన విజిట్ చేసి పత్రాలు పరిశీలన చేసే అధికారం ఉంది.( మరికొన్ని వివరాలు మరో కథనంలో)

## ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను చేరుకోవాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**టీ మీడియా, నవంబర్ 6,ఖమ్మం:**
ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను చేరుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.ఖమ్మం జిల్లా ఉద్యానవన, సహకార శాఖ, తెలంగాణ ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన అధికారుల శిక్షణ, అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను చేరుకోవడంపై అధికారులు దృష్టి సారించాలని అన్నారు. నష్టం ఎట్టి పరిస్థితుల్లో సంభవించడానికి ఆస్కారం లేని పంట ఆయిల్ పామ్ అని అదనపు కలెక్టర్ తెలిపారు. రైతులకు ఆయిల్ పామ్ పంట సాగు అధిక లాభాలు కల్గిస్తుందని అన్నారు. 76 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని, దీని కోసం నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని, జిల్లా ఉన్నతాధికారులు వివిధ చోట్ల పాల్గొంటారని అదనపు కలెక్టర్ తెలిపారు. రైతులకు మొదటి 3 సంవత్సరాల పాటు అంతర్ పంటల ద్వారా ఆదాయం లభిస్తుందని అన్నారు. అంతర్ పంటల సాగుపై రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు అందించాలని అన్నారు. ఆయిల్ పామ్ పై పి.ఏ.సి.ఎస్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించాలని అన్నారు. పంట కోతలు ముగిసిన తర్వాత మరోసారి వరి, ఇతర పంటలు సాగు చేయకుండా ఆయిల్ పామ్ సాగు వైపు రైతులు ముందుకు వచ్చేలా చూడాలని, పి.ఏ.సి.ఎస్. ద్వారా కనీసం వేయి మంది రైతులు నూతనంగా ఆయిల్ పామ్ సాగు చేయాలని అన్నారు. సోమవారం పి.ఏ.సి.ఎస్. చైర్మన్ లతో మరో మారు సమావేశం నిర్వహించాలని, రాబోయే గురువారం నుంచి ఫీల్డ్ లెవల్ లో పని చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగులు ఇంటికి ఇవ్వడానికి వీలు లేదని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగుల స్టాక్ ఎప్పటి కప్పుడు పరిశీలించాలని, 48 గంటల ముందు సమాచారం అందిస్తేనే సకాలంలో గన్ని బ్యాగులు కొనుగోలు కేంద్రాలకు అందించేందుకు వీలు ఉంటుందని అదనపు కలెక్టర్ అన్నారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ మాట్లాడుతూలి ఆయిల్ పామ్ పంట సాగు వల్ల రైతులకు ఆదాయం పెరిగి జీవన ప్రమాణాలు మెరుగవుతాయని, రాష్ట్రంలో 10 లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ పంటల సాగు జరగాలని లక్ష్యంతో బ్రాండ్ అంబాసిడర్ లాగా వ్యవసాయ శాఖ మంత్రి పని చేస్తున్నారని తెలిపారు. ఆయిల్ పామ్ పంట ప్రాముఖ్యత గురించి రైతులకు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ప్రస్తుత గ్రామీణ ప్రాంతంలో కోతుల సమస్య తీవ్రంగా ఉందని, కూరగాయలు, పండ్ల పంటలను కోతులు నష్టం చేస్తున్నాయని, ఆయిల్ పామ్ పంటకు కోతుల సమస్య, ప్రకృతి వైపరిత్యాల సమస్య ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, డీసీఓ గంగాధర్, సెరికల్చర్ డిడి ముత్యాలు, ప్యాక్ సెక్రెటరీస్, హార్టికల్చర్ అధికారులు, హార్టికల్చర్ ఎక్స్టెన్షన్ అధికారులు, ఫీల్డ్ కన్సల్టెంట్ ఆఫీసర్, సంబంధిత అధికారులు, తెలంగాణ ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పోరాట ఫలితంగా రోడ్డు ప్యాచ్

### -అభినందనలు తెలిపిన వాహనదారులు



**టి మీడియా,నవంబర్ 6,ఖమ్మం రూరల్:** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల ఖమ్మం- సూర్యాపేటరాష్ట్రీయ రహదారిపై పెద్ద గుంత ఏర్పడింది. దీంతో వాహనాలు అందులో పడి గుల్ల అవుతుండడంతో పాటు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజాపక్షం దినపత్రికలో సెప్టెంబర్ 29న ప్రధాన రహదారిపై గుంత అనే శీర్షిక కథనం ప్రచురించింది. స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు తూతూ మంత్రంగా కంకర పోసి గుంతలు పూడ్చారు. మొంతా తుఫాన్ సమయంలో కురిసిన వర్షాలకు గుంత నిండి, ప్రమాదకరంగా మారింది. ఈ నేపథ్యంలో అక్కడి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మెడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్, ఎలక్ట్రికల్ షాప్ యజమాని బబుతారం ఆ గుంతలో డ్రమ్మును ఏర్పాటు చేసి ఎర్రజెండాను ప్రమాద సూచికగా పెట్టారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 30న పత్రికలలో కథనాలు రావడంతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయినప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోవడంతో సిపిఐ నాయకులు దండి రంగారావు యువజన సంఘం సభ్యులతో కలిసి అక్టోబర్ 30వ తేదీన కాంక్రీట్ ద్వారా గుంతను స్వయంగా పూడిచారు. గురువారం ఎట్టకేలకు ఆర్ అండ్ బి అధికారులు ప్యాచ్ రోడ్డు వేసి గుంతలను పూడ్చారు. సిపిఐ చేసిన పోరాట ఫలితంతో ప్యాచ్ రోడ్డు ఏర్పాటు కావడంపై వాహనదారులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

# తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**టీ మీడియా ,నవంబర్ 6 , మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా నరసింహులపేట మండల కేంద్రంలోని (కేజీబివి) కస్తూరిభా గాంధీ బాలిక విద్యాలయం, మండల ప్రజా పరిషత్ పాఠశాల,అంగన్వాడీ కేంద్రం, తెలంగాణ మోడల్ స్కూల్, లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ప్రభుత్వం పిల్లలకు నాణ్యమైన ఆహారంతో పాటు విద్య, ఆరోగ్యాన్ని అందించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో ప్రతి ఒక విద్యా సంస్థ పక్కాగా డైట్ మెనూ అనుసరించాలని, అత్యాధునిక నూతన పరిజ్ఞానంతో తరగతులు నిర్వహించాలని, ప్రతి విద్యార్థి ని విద్యార్థుల విద్యాసామర్థ్యాలను గమనిస్తూ సబ్జెక్టు వారిగా వారికి అర్థమయ్యే రీతిలో విద్యను అందించాలని సూచించారు, స్టోర్ గదిలో నాణ్యత ప్రమాణాలు ప్రకారం సామాగ్రిని పరిశీలిస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ ప్రిపేర్ చేయాలన్నారు, అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న పిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తూ ఉత్తమ విద్యను పిల్లలకు అర్థమయ్యే విధంగా బోధించాలన్నారు, పిల్లలకు హెల్త్, ఎడ్యుకేషన్, శానిటేషన్,న్యూట్రిషన్ , పక్కాగా అందిస్తూ వారికి అవగాహన కల్పించాలన్నారు, ప్రత్యేక అధికారులు, మండల స్థాయి గ్రామస్థాయి అధికారులు వారి పర్యటనలో భాగంగా ప్రతి విద్యాసంస్థలు సందర్శించి



విద్యార్థులకు అందిస్తున్న భోజనం, విద్యను సౌకర్యాలను పరిశీలించాలన్నారు, పిల్లలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల యొక్క హాజరు శాతం పెంచాలని, బయోమెట్రిక్ విధానాన్ని అనుసరించాలన్నారు, తద్వారా సమయానికి పిల్లలకు విద్య అందించుటకు దోహదపడుతుందన్నారు. షెడ్యూలు ప్రకారం పిల్లల యొక్క ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు,ఈ పర్యటనలో స్థానిక తహసిల్దార్ సంబంధిత విద్యా సంస్థల అధికారులు సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## ఆదర్శవంతురాలు చెవుల రాములమ్మ

### చీమలపాడు లో రాములమ్మ సంస్మరణ సభ

**టీ మీడియా,నవంబర్ 06, సింగరేణి(కారేపల్లి):**చీమలపాడు ప్రాంతంలో జరిగిన పోడు కూలి మహిళ పోరాటాలకు తన జీవితాంతం తోడ్పాటు అందించిన ఉద్యమకారిణి చెవుల రాములమ్మని మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు రమణ కొనియాడారు. బుధవారం చీమలపాడు లో సిపిఎం సీనియర్ నాయకులు రాచ బంటి పుల్లయ్య అత్త చెవుల రాములమ్మ సంస్మరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మెరుగు రమణ మాట్లాడుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య నిర్వహించే పోరాటాలలో ప్రముఖ పాత్ర పోషించిన ఘనత ఎర్రజెండా ఉద్యమాలకు చేయూతనిచ్చిన చెవుల రాములమ్మ జీవితం ధన్యమని ఆవిడ పేర్కొన్నారు. రాములమ్మ జీవితాంతం ఉద్యమ నాయకురాలుగా జీవించిందని ,ఆమె జీవితం అందరికీ ఆదర్శమని ఆమె స్ఫూర్తితో ప్రజలు ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలు నిర్మించాలని అప్పుడే ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి అని మెరుగు రమణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి,షేరు లలితమ్మ, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర,డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు, మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవిబాబు, వల్లబోయిన కొండలరావు ,అజ్మీర శోభన్ బాబు ,సీనియర్ నాయకులు రాచబంటి పుల్లయ్య, ఎరుపోతు భద్రయ్య, మన్యం బ్రహ్మయ్య, షేరు వెంకటేశ్వర్లు, ఎస్ కే సైదులు, కొండం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

### కేజీబీవీ పాఠశాల తాహసీల్దార్ సందర్శన

**టీ మీడియా, నవంబర్ 6 , కామేపల్లి:** విద్యార్థినులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని కామేపల్లి తహసీల్దార్ సిహెచ్.సుధాకర్ పేర్కొన్నారు.గురువారం పాత లింగాల కేజీబీవీ పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రిజిస్టర్లు, రికార్డులు, స్టాక్ ను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.అనంతరం పాఠశాలలో డైనింగ్ హాల్, కిచెన్ షెడ్ ను పరిశీలించారు. భోజనం చేస్తున్న విద్యార్థులతో మెనూ అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం తహసిల్దార్ సుధాకర్ మాట్లాడుతూ.. విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని సూచించారు. ఆహార పదార్థాలు, భోజనం వండేందుకు వినియోగించే పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థినుల ఆరోగ్యపరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. వంట గదులను శుభ్రంగా ఉంచాలని సూచించారు. పరిశుభ్రత విషయంలో ఎక్కడ రాజీ పదకూడదని,వంటకుఉపయోగించేనీరునిలువఉండేనీటిట్యాంకులనుఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ, శుభ్రం చేసిన తేదీని ట్యాంక్ మీద ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల సిబ్బంది జ్యోతి, జమున, నాగేంద్ర, భద్రమ్మ, అరుణ, సులోచన, శిరోమణి, సుమలత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రసన్న వేంకటేశ్వర స్వామి -ఆలయ ప్రతిష్ఠాపనోత్సవాలు

**టి మీడియా,నవంబర్ 6, పెన్‌పహాడ్ :** సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం అనంతారం గ్రామంలో నిర్మించిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠాపనోత్సవాలు శుక్రవారం ప్రారంభం కానున్నాయి. ఈ నెల 10వ తేదీ వరకు ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగనున్నాయి. శ్రీశ్రీశ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో మొదటి రోజు సాయంత్రం 6 గంటల నుండి విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, ఋత్విక వరణము, రక్షాబంధనం, మత్సంగ్రహణం, అంకురార్పణ, యాగశాల ప్రవేశం. యాగశాలలో ద్వారతోరణ, ధ్వజకుంభ ఆరాధన, మహాకుంభ స్థాపన, అగ్ని ప్రతిష్ఠ, వాస్తు హెూమం, పర్యగ్నికరణము, పంచగవ్యస్నము, రక్ష బంధనం, మత్సం గ్రహనం, అంకురార్పణ తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. మూర్తి, కుంభాభిషేకం, విమాన, ధ్వజస్తంభ ప్రతిష్ఠను చేపట్టనున్నారు.సామ బుచ్చిరెడ్డి కుమారుడు రిందాకుమార్ రెడ్డి, కుమార్తె విజయలక్ష్మి, భాను వసంతరెడ్డితో పాటు గ్రామస్తుల సహకారంతో రూ.1.20 కోట్లతో, స్థల దాతలు తడకమల్ల వంశస్థులు విరాళంగా ఇచ్చిన స్థలంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని అత్యంత సుందరంగా నిర్మించారు. పూజాది కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేయనున్నారు. భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.



## వివాహ వేడుకకు హాజరైన ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్

**టీ మీడియా నవంబర్ 6 కామేపల్లి:**కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి సోదరుడి కుమారుడు గింజల వంశీ రెడ్డి వివాహ వేడుక సందర్భంగా ఏర్పాటుచేసిన విందు కార్యక్రమంలో పాల్గొని అనంతరం నవ వరుడుని అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ చెసినా కామేపల్లి మండల సబ్ ఇన్స్పెక్టర్ పి శ్రీకాంత్ గౌడ్ మరియు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి మాజీ ఎంపీపీ మాలోతు సరిరాం నాయక్ యువజన కాంగ్రెస్ నాయకులు ముక్తి సాంబశివరావు నల్లమోతు వెంకట నరసయ్య నాయకులు నాగండ్ల వెంకటేశ్వరరావు మల్లెల వసంతరావు వల్లభనేని అశోక్ డి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిపిని తనిఖీ చేసిన డిఎల్‌పిఓ రాంబాబు

**టీ మీడియా నవంబర్ 6 కామేపల్లి:**కొమ్మినేపల్లిగ్రామపంచాయతీలో రికార్డులు తనిఖీ చేసి రికార్డులనిర్వహణ సక్రమంగా నిర్వహించాలని సెక్రటరీలు ప్రజలకు జవాబు దారితనంగా రికార్డుల నిర్వహణ చేపట్టాలనిఅన్నారు. కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డి ఎల్ పి ఓ రాంబాబు రికార్డుల నిర్వహణపై తగు సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం కొమ్మినేపల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పారిశుద్ధ్యం మౌలిక సదుపాయాల గూర్చి అడిగి తెలుసుకున్నారు అనంతరం గ్రామంలో పారిశుధ్య %శీ%జరుగుతున్న తీరును పరిశీలించారు. నాటిన ప్రతి మొక్కను బతికించాలని. ప్రతిరోజు చెత్త సేకరణ జరగాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల ఎంపీడీవో జి రవీందర్. పంచాయతీ కార్యదర్శి జి శంకర్.పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సిసిఐ కొనుగోలు కేంద్రం పరిశీలన

**టి మీడియా,నవంబర్ 6,ఖమ్మం:** అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఖమ్మం పరిధిలోని సిసిఐ కొనుగోలు కేంద్రం సాయి బాలాజీ జన్నింగ్ మిల్, తలంపాడు నందు రైతులకు తేమశాతం, సాంకేతిక కారణాల వలన ఎదురవుతున్న సమస్యలపై రైతులతో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్ చర్చించారు. జిన్నింగ్ మిల్ కు సంబంధించి రికార్డులను మార్కెటింగ్ అధికారి ఈ సందర్భంగా పరిశీలించారు.



## జిల్లా అధికారులతో న్యాయమూర్తులు సమీక్ష

టి మీడియా,నవంబర్ 6,కొత్తగూడెం లీగల్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు మీటింగ్ హాలులో జిల్లా అధికారులతో న్యాయమూర్తులు సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ... పెండింగ్ కేసులలో త్వరితగతీన సాక్షులను కోర్టుల వారీగా తీసుకొని రావాలని , స్పీడు డిస్పోజల్ కు సహకరించాలని, వారంట్ పెండింగ్ లో ఉన్న కేసులలో వారంట్ లు త్వరితగతిన అమలుపరచాలని చెక్కు బౌన్స్ కేసులలో ఫిర్యాదుదారుల సహకారంతో అట్టి వారెంట్ లను అమలుపరచాలని ,వర్షాలు అధికంగా కురుస్తున్నందున ఇల్లందు, మణుగూరు కోర్టు కాంపౌండ్ లను పరిశీలించాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరిత మాట్లాడుతూ ముఖ్యంగా పోక్సో కేసులలో సాక్ష్యం వెంట వెంటనే తీసుకుని రావాలని అందులకు పోలీసు అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఎం. రాజేందర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కే.కిరణ్ కుమార్, మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే. సాయి శ్రీ, ఎస్.పి.బిరుదు రాజు రోహిత్ రాజు, జాయింట్ కలెక్టర్ డి. వేణుగోపాల్ ,భద్రాచలం ఏ .ఎస్పీ విక్రాంత్, డిసిఆర్బి డీఎస్పీ ఎం .మల్లయ్య స్వామి, కొత్తగూడెం,పాల్వంచ, మణుగూరు డిఎస్పీలు, ఎక్సైజ్ డిఎస్పి ,ఫారెస్ట్ అధికారులు ,మున్సిపల్ కమిషనర్ సుజాత, అన్ని డివిజన్ల సర్కిల్ ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు, పాల్గొనగా , ఈ సందర్భంగా ఎస్పీ బిరుదు రాజు రోహిత్ రాజు ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ సెప్టెంబర్ 13న జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులు పరిష్కరించిన ధర్మిలా కోర్టు కానిస్టేబుల్ లకు, కోర్టు లైజాన్ ఆఫీసర్లకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

